ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :126 సోమవారం మార్చి 2 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## దేశాన్ని కుదిపేస్తున్న బాణాసంచా కర్మాగార పేలుళ్లు....



- కాకినాడ తర్వాత నాగ్‌పూర్‌లో ఘోర విషాదం
- మహారాష్ట్రలో బాణాసంచా గోదాంలో ఘోర పేలుడు
- పద్దెనిమిది మంది కార్మికులు సజీవదహనం
- ఇంకా చిక్కుకున్న వారి కోసం రక్షణ చర్యలు కొనసాగింపు
- భద్రతా ప్రమాణాలపై దేశవ్యాప్త చర్చ

మార్చి 1 (మనప్రజాప్రతినిధి): దేశ వ్యాప్తంగా బాణాసంచా కర్మాగారాల్లో వరుస పేలుళ్లు కలవరపెడుతున్నాయి. నిన్న కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన ఘోర ప్రమాదం మరువక ముందే మహారాష్ట్రలోని నాగ్‌పూర్ సమీపంలో మరో భారీ పేలుడు సంభవించింది. ఈ ఉదయం జరిగిన ఈ ప్రమాదంలో సుమారు పద్దెనిమిది మంది కార్మికులు సజీవదహనం కాగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వరుస ఘటనలతో కార్మికుల భద్రతపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నాగ్‌పూర్ సమీపంలోని కటోల్ తహసీల్ రౌల్గావ్ ప్రాంతంలో ఉన్న ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ పేలుడు పదార్థాల తయారీ యూనిట్‌లో ఉదయం ఆరు నుంచి ఏడు గంటల మధ్య ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. పనిలో నిమగ్నమైన కార్మికుల మధ్య ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో యూనిట్ అంతా మంటల్లో కూరుకుపోయింది. మంటలు వేగంగా



వ్యాపించడంతో కొందరు బయటకు పరుగులు పెట్టగా, మరికొందరు లోపలే చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, రక్షణ బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు శ్రమిస్తున్నాయి. గాయపడిన కార్మికులను నాగ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. ఇంకా కొంతమంది శిథిలాల మధ్య చిక్కుకుని ఉండే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం సమయంలో యూనిట్‌లో ఇరవై ఐదు నుంచి ముప్పై మంది వరకు పనిచేస్తున్నట్లు ప్రాథమిక సమాచారం చెబుతోంది. ఇటీవలి కాలంలో పేలుడు పదార్థాల కర్మాగారాల్లో భద్రతా ప్రమాణాల అమలు పై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. వరుసగా జరుగుతున్న ఈ విషాదాలు పరిశ్రమల్లో తనిఖీలు, నియంత్రణ చర్యలు కఠినంగా ఉండాలనే అవసరాన్ని స్పష్టంచేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కఠిన చర్యలు తీసుకుని కార్మికుల ప్రాణ భద్రతను కాపాడాలని అన్ని వర్గాల నుంచి డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన భట్టి విక్రమార్క మల్లు



- సూర్య విక్రమాదిత్య వివాహానికి ఆహ్వాన పత్రిక అందజేత
- కుటుంబ సమేతంగా విచ్చేయాలని ఆహ్వానం

హైదరాబాద్, మార్చి 1 (మన ప్రజా ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూ వరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క మల్లు ముఖ్యమంత్రిని ఆహ్వానించినట్లు తెలిసింది. కార్యక్రమ వివరాలను తెలియజేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ భేటీలో పరస్పర శుభాకాంక్షలు మార్చుకున్నట్లు సమాచారం. సూర్య విక్రమాదిత్య వివాహాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తమ ఆనందోత్సవంలో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యుల సాన్నిధ్యం ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజకీయ, సామాజిక అంశాలపై కూడా చర్చ జరిగినట్లు



తెలిసింది. వివాహ వేడుక విజయవంతంగా జరగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించినట్లు సమాచారం.

## నకిలీ దృశ్యాలతో దుష్ప్రచారం... టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందన

-ప్రతిష్ఠ దెబ్బతీయాలనే కుట్ర ఆరోపణ


-సైబర్ నేర విభాగానికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడి



తిరుపతి, మార్చి 1 (మనప్రజాప్రతినిధి): తనపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందించారు. నకిలీ సాంకేతికతతో తయారు చేసిన దృశ్యాలను ప్రచారం చేస్తూ తనను లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగతంగా తన ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా తిరుమల తిరుపతి దేవస్థానం గౌరవాన్ని దిగజార్చే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతికతను ఉపయోగించి తన రూపాన్ని అనుకరించే విధంగా తప్పుడు దృశ్యాలు సృష్టించి వాటిని విస్తృతంగా వ్యాప్తి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ ప్రచారం మొత్తం అసత్యమని, వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని విమర్శించారు. దేవస్థానం ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో పన్నిన పథకమని ఆరోపించారు. ఈ వ్యవహారానికి రాజకీయ దురుద్దేశం ఉన్నదని, వైసీపీకి చెందిన కొందరు వ్యక్తులు ఈ తప్పుడు ప్రచారంలో భాగమై ఉన్నారని వ్యాఖ్యానించారు. దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ దేవస్థానం గౌరవాన్ని దెబ్బతీసే వారిని వదిలేది లేదని హెచ్చరించారు. ఈ విషయంపై సైబర్ నేర విభాగ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. దుష్ప్రచారం వెనుక ఉన్న అసలు కుట్రదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. దేవస్థానం ప్రతిష్ఠను కాపాడటం తన బాధ్యతగా భావిస్తున్నానని స్పష్టం చేశారు.

## మోదీజీ కాపాడండి....

- యుద్ధ ప్రభావం దుబాయ్‌లో చిక్కుకున్న నటి సోనాల్ చౌహాన్
- విమాన సర్వీసుల రద్దుతో స్వదేశానికి రాకలో ఆటంకం
- ప్రధాని నరేంద్ర మోదీకి సహాయం కోరిన సినీనటి




దుబాయ్, మార్చి 1 (మనప్రజాప్రతినిధి): పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం ప్రముఖులపై కూడా పడింది. సెలవు ప్రయాణం కోసం దుబాయ్ వెళ్లిన సినీనటి సోనాల్ చౌహాన్ అక్కడే చిక్కుకుపోయారు. యుద్ధ పరిస్థితుల కారణంగా విమాన సర్వీసులు రద్దు కావడంతో స్వదేశానికి తిరిగి రావడానికి మార్గం లేక ఆందోళన చెందుతున్నట్లు సమాచారం. విమానాశ్రయాలు తాత్కాలికంగా మూతపడటంతో

2

## ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ సంయుక్త దాడులు

-రక్షణ మంత్రి, సైన్యాధిపతి మృతి చెందినట్లు ప్రకటన

-క్షిపణిడ్రోన్ ప్రతిదాడులతో ఉద్రిక్తతలు తీవ్రం

మార్చి 1 (మనప్రజాప్రతినిధి): ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా వైమానిక దాడులు కొనసాగిస్తున్నట్లు సమాచారం వెలువడుతోంది. ఈ దాడుల్లో దేశ సుప్రీం నాయకుడు అయతుల్లా అలీ ఖమేనీతో పాటు రక్షణ మంత్రి జనరల్ అమిర్ నసీర్జాదే, సైన్య ప్రధానాధికారి జనరల్ అబ్దోల్ రహీమ్ మౌసావి మరణించినట్టు వార్తలు వ్యాపించాయి. అలాగే ఖమేనీ కుటుంబ సభ్యులు కూడా ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పోయినట్టు అంతర్జాతీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. ఇరాన్ రక్షణ మండలి సమావేశాన్ని లక్ష్యంగా చేసుకుని జరిగిన వైమానిక దాడిలో రక్షణ మంత్రి, సైన్యాధిపతి మరణించినట్టు పేర్కొంటున్నారు. రక్షణ మంత్రి మరణించినట్టు వచ్చిన వార్తలను ఇరాన్ అధికారులు ధ్రువీకరించినట్టు తెలియజేశారు. సాయుధ దళాలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు కూడా ప్రాణాలు కోల్పోయినట్టు పేర్కొని, వారి వివరాలను తరువాత వెల్లడిస్తామని తెలిపారు. మరోవైపు సంయుక్త దాడుల్లో భాగంగా ఒక్కరోజే వెయ్యికి పైగా బాంబులను జారవిడిచినట్టు ఇజ్రాయెల్ వైమానిక దళం ప్రకటించినట్టు సమాచారం. ఇక ప్రతిదాడులుగా ఇరాన్ నుంచి వందకు పైగా క్షిపణులు, రెండు వందలకు పైగా డ్రోన్లు ప్రయోగించబడినట్టు వెల్లడైంది. ఈ దాడుల్లో ఒకరు మృతి చెందగా, పలువురు గాయపడ్డారని



సమాచారం. కొన్ని నగరాల్లో డ్రోన్ శకలాలు భవనాలపై పడటంతో నష్టం వాటిల్లినట్టు తెలిసింది. ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్ నగరంలో పలు భవనాలు ధ్వంసమయ్యాయని, నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు అధికారులు తెలిపారు. పరిణామాలతో పశ్చిమ ఆసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమవుతున్నాయి.

# మోదీజీ కాపాడండి...

మెదటి పేజీ తరువాయి




ప్రయాణాలు అస్త వ్యస్తమయ్యాయి. ఈ నేపథ్యంలో సోనాల్ చౌహాన్ సామాజిక మాధ్యమ వేదికగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అత్యవసర విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత యుద్ధ సంక్షోభం కారణంగా దుబాయ్‌లో చిక్కుకు పోయానని, భారత్‌కు సురక్షితంగా చేరేందుకు సహాయం చేయాలని తన సందేశంలో కోరారు. ఇప్పటికే భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కూడా దుబాయ్ విమానాశ్రయంలో చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిచిపోవడంతో అక్కడ ఉన్న భారతీయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో విదేశాల్లో ఉన్న భారతీయుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

## రోడ్డు రవాణా శాఖపై తప్పుడు ప్రచారాలకు హెచ్చరిక

### -నియామక ప్రక్రియపై స్పష్టీకరణ ఇచ్చిన పొన్నం ప్రభాకర్
### -అర్హతలపై అపోహలు నమ్మొద్దని సూచన

హైదరాబాద్, మార్చి 1 (మనప్రజాప్రతినిధి): రోడ్డు రవాణా శాఖపై తప్పుడు ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఆర్టీసీ నియామక ప్రక్రియపై జరుగుతున్న అపోహలకు ఆయన స్పష్టీకరణ ఇచ్చారు. ఆర్టీసీ నియామకాలకు ఆర్టీసీకి నేరుగా సంబంధం లేదని, ఈ నియామకాలు పోలీసు నియామక విభాగం పరిధిలో నిర్వహించబడుతున్నాయని తెలిపారు. డ్రైవర్ అర్హతల విషయంలో ఆరు అడుగుల ఎత్తు తప్పనిసరి అనే ప్రచారం పూర్తిగా తప్పని మంత్రి స్పష్టం చేశారు. డ్రైవర్ పదవికి కనీస ఎత్తు ఐదు అడుగులు మూడు అంగుళాలు లేదా 160 సెంటీమీటర్లు మాత్రమేనని వివరించారు. అభ్యర్థులు తప్పుడు సమాచారాన్ని నమ్మి



అయోమయంలో పడవద్దని సూచించారు. టికెట్ అనువర్తనంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని మంత్రి తెలిపారు. సేవలు సజావుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రయాణికులు నిర్భయంగా సేవలను వినియోగించుకోవచ్చని సూచించారు. రోడ్డు రవాణా శాఖ ప్రతిష్ఠను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ప్రజలు అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని కోరారు.

## రైతు భరోసా ఎప్పుడు అనే దానిపై స్పష్టమైన తేదీలు ప్రకటించాలి

నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధి దినపత్రిక ):మున్సిపల్ ఎలక్షన్ ముగిసిన వెంటనే రైతు భరోసా అందిస్తావని ముఖ్యమంత్రి ప్రకటించి ఉన్నారని కానీ ఇంతవరకు రైతు భరోసా రైతులకు అందలేదని ఎప్పుడు అందిస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలని మార్చి నెల వచ్చినా జమ చేయకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏ స్కీము ప్రవేశపెట్టినా పూర్తిగా అమలు కావడం లేదని ఉదాహరణకు 500 రూపాయల గ్యాసు విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని నూటికి పది




సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని కోరారు ఆదివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ లతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... ఇటీవల ఏర్పాటు చేసిన క్యాబినెట్ బేటిలో రైతులకు భరోసా పట్ల ఎంతగానో ఆశ గా ఎదురు చూశారని కానీ చివరకు నిరాశే మిగిలిందని రైతు భరోసాపై ప్రభుత్వం ఎలాంటి ప్రకటన చేయలేదని మున్సిపల్ ఎన్నికల తర్వాత వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినా తాజా సమావేశంలో దాని ఊసే ఎత్తకపోవడం గమనార్హమని ఎప్పుడో నవంబర్లో వేయాల్సిన రైతు భరోసా నిధులు శాతం మందికి కూడా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ అందడం లేదని రైతు భరోసా కూడా సకాలంలో రైతాగానికి అందడం లేదని అలాగే రేషన్ కార్డుల ప్రక్రియ కూడా నత్త నడకన కొనసాగుతున్నదని సీఎం రేవంత్ రెడ్డి ఎంతో చిత్తశుద్ధితో అనేక ప్రజాకర్షక పథకాలు కొనసాగిస్తున్నప్పటికీ అధికారులు అలసత్వంవల్ల మరియు నిధుల లేమి వల్ల ప్రజలకు సరిగ్గా సంక్షేమ పథకాలు దరి చేరడం లేదని ముఖ్యంగా మహిళలకు నెలకు 2500 రూపాయల స్కీము బాలికలకు స్కూటీల పథకం చేయూత పెన్షన్ రెట్టింపు చేయడం లాంటి పరకాల అమలుపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అలాగే బీసీలకు ఇచ్చిన 21 హామీ లలోఏ ఒక్క హామీ కూడా అమలు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నూతన ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌కు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు

### -ఉండవల్లిలో భేటీ
### -పరిపాలనపై తొలి మర్యాదపూర్వక సమావేశం

అమరావతి, మార్చి 1 (మన ప్రజా ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ నూతన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసాద్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి శిబిర కార్యాల యంలో ఈ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఇది ఆయన తొలి భేటీగా నిలిచింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు నూతన ప్రధాన



కార్యదర్శి సాయి ప్రసాద్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర పరిపాలనా యంత్రాం గానికి అధిపతిగా బాధ్యతలు స్వీకరించినందుకు అభినందించారు. పరిపాలనకు సంబంధించిన అంశాలపై ఇద్దరి మధ్య కొద్దిసేపు చర్చ జరిగినట్లు సమాచారం. మరోవైపు ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతలు స్వీకరించిన విజయానంద్ కూడా ముఖ్య మంత్రిని కలిశారు. ముఖ్యమంత్రికి పదవీ హోదా ప్రకారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులైన విజయానంద్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర పరిపాలనలో సమన్వయం, వేగవంతమైన నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించినట్లు తెలిసి

## తెలుగు వారి భద్రతపై ముఖ్యమంత్రి ఆందోళన


### -దౌత్య కార్యాలయాల సూచనలు తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి
### -కేంద్రంతో సమన్వయం, తరలింపు చర్యలకు ఆదేశాలు
### -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 1 (మనప్రజాప్రతినిధి): పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో ఆయా దేశాల్లో ఉన్న తెలుగు వారంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ముఖ్యంగా ఇరాన్, దుబాయ్ తదితర దేశాల్లో చిక్కుకున్న వారు ఆయా ప్రాంతాల దౌత్య కార్యాలయాలు జారీ చేస్తున్న మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత అత్యవసర పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమన్వయం కొనసాగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విదేశాల్లో ఉన్న వారి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న భారతీయుల భద్రత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి కోరారు. పరిస్థితులను సమగ్రంగా అంచనా వేసి అవసరమైతే ప్రత్యేక విమానాల ద్వారా స్వదేశానికి తరలించే



ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. భారతీయుల రక్షణ, భద్రత కోసం తీసుకుంటున్న చర్యలపై దౌత్య కార్యాలయాల ద్వారా సమగ్ర సమాచారం సేకరించాలని, అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.

## నేరేడుచర్ల పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ... మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం



నేరేడుచర్ల (మనప్రజాప్రతినిధి దినపత్రిక ):నేరేడుచర్ల పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షుడు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన నేరేడుచర్ల మున్సిపాలిటీకి కొత్తగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ కొనతం వెంకట్ రెడ్డి నూకల సందీప్ రెడ్డి మరియు కౌన్సిలర్ శ్రీకాంత్లను ఘనంగా సన్మానించనైనది. అనంతరం పి ఆర్ టి యు రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి అధ్యక్షుడు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కొనతం వెంక రెడ్డి నూకల సందీప్ రెడ్డి లను మునిసిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కే వెంకట్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ దీప్లా నాయక్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సత్యనారాయణ కే ప్రసాద్ జిల్లా కార్యదర్శి పి శ్రీధర్ మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు మండల అసోసియేట్ అధ్యక్షులు ఎం వెంకట్ రెడ్డి మండల కార్యదర్శి నాగయ్య మండల మహిళా ఉపాధ్యక్షురాలు బి విజయ మండల్ నాయకులు పి రవి ఆర్ గోపా హరీష్ నాగ శంకర్ బికోజి రిటైర్డ్ టీచర్స్ రామస్వామి జి సైదిరెడ్డి లక్ష్మారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు

## గాయంపై పరామర్శించినందుకు కృతజ్ఞతలు తెలిపిన రఘురామకృష్ణరాజు

### -ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు
### -క్రీడా పోటీల్లో గాయపడి శస్త్రచికిత్స పొందిన ఉప స్పీకర్

అమరావతి, మార్చి 1 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ఉప స్పీకర్ రఘురామకృష్ణరాజు తన ఆరోగ్య పరిస్థితిని వ్యక్తిగతంగా విచారించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర సమాచార సాంకేతిక శాఖ మంత్రి నారా లోకేశ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల ప్రజాప్రతినిధుల కోసం నిర్వహించిన క్రీడా పోటీల్లో క్రికెట్ ఆడుతున్న సమయంలో ఆయన ఎడమ చేతి మణికట్టుకు గాయం అయింది. గాయం తీవ్రత దృష్ట్యా వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ వ్యక్తిగతంగా ఫోన్ చేసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రఘురామకృష్ణరాజు సామాజిక మాధ్యమ వేదికలో స్పందిస్తూ, తన ఆరోగ్యాన్ని గురించి పరామర్శించినందుకు ఇద్దరికీ ధన్యవాదాలు తెలియజేశారు. శస్త్రచికిత్స అనంతరం కోలుకుంటున్న సమయంలో చూపిన ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. ఇతర ప్రజా ప్రతినిధులు, అభిమానులు కూడా



రఘురామకృష్ణరాజు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## రాముల బండలో ఆధ్యాత్మిక వేడుకలు

### -రథోత్సవంలో పాల్గొన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
### -ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ



నల్గొండ, మార్చి 1 (మనప్రజాప్రతినిధి): రాముల బండ గ్రామంలో జరిగిన శ్రీ సీతా రామచంద్రుని రథోత్సవ వేడుకలు భక్తి పరవశంతో సాగాయి. ఈ సందర్భంగా భక్తజన సందోహం మధ్య పరమాత్ముని రథాన్ని గ్రామస్తులతో కలిసి లాగడం తన పూర్వజన్మ సుకృతమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ వీధుల్లో ఆధ్యాత్మిక పరిమళం వెల్లివిరిసిందని, రథోత్సవ సంబరం విశేషంగా నిర్వహించబడిందని తెలిపారు. భక్తులతో కలిసి పాల్గొనడం ఆనందదాయక అనుభూతిని కలిగించిందన్నారు. ధర్మ పరిరక్షణలో భాగంగా ఇటువంటి వేడుకలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించడం గర్వకారణమని పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ త్యాగం, ధైర్యం, దేశభక్తి నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. భక్తి పారవశ్యం ఒకవైపు, స్ఫూర్తిదాయక చరిత్ర మరోవైపు కలిసిన అద్భుత క్షణాలివని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఘనంగా సన్మానం..

సదాశివపేట//(మనప్రజాప్రతినిధి):సదాశివపేటలోని సీఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు మరియు కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నర్సింలుకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రేణుక చిరు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువచ్చినట్లయితే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్






గిరి ప్రసాద్, సుధాకర్, ప్రభు, నాగయ్య, శేఖర్, రాజు, సుందర్, ఏసు,రాజు, సామిల్, శంకరయ్య, సత్యం, రాజు, కుమార్, కృష్ణ, శీను, సురేష్, రాజు, స్త్రీల మైత్రి సభ్యులు, సిఎస్ఐ చర్చ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా తెలంగాణ అడ్డా నూతన కాలమాన పట్టిక ఆవిష్కరణ




హైదరాబాద్, ఫిబ్రవరి 28 (మనప్రజాప్రతినిధి): సౌదీ అరేబియా మదీనా సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పరిహారం అందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అందుకే వారందరినీ సచివాలయానికి పిలిచి ప్రత్యక్షంగా పరామర్శించామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రమాదం జరిగినట్లు తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకు పంపినట్లు సీఎం గుర్తుచేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు జారీ చేసి మదీనాకు పంపించినట్లు తెలిపారు. అక్కడ భారత కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో సమన్వయం చేసి మృతుల అంత్యక్రియలను జన్నతుల్ బఖీ సమాధి స్థలంలో నిర్వహించిన విషయాన్ని వివరించారు. నవంబర్ 17, 2025న మదీనా సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల చొప్పున, గాయపడిన ఒకరి కుటుంబానికి మూడు లక్షల రూపాయల పరిహారం అందించారు. దేశం బయట జరిగే ప్రమాదాల్లో సాధారణంగా ప్రభుత్వాలు పరిహారం చెల్లించే విధానం లేకపోయినా, మానవతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకున్నామని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజహరుద్దీన్, ప్రభుత్వ సలహాదారులు, నాంపల్లి ఎమ్మెల్యే, హజ్ కమిటీ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా



మనప్రజాప్రతినిధి//ఘట్ కేసర్:మేడ్చల్ జిల్లా,6వ డివిజన్ ఘట్ కేసర్ లో లాల్ బహదూర్ శాస్త్రి స్మారక యువజన సంఘం నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు కోవ లక్ష్మణ్, ఎంపి ఈటల రాజేందర్ మరియు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు మాట్లాడుతూ.. తాను పుట్టి పెరిగిన ఘట్కేసర్ అభివృద్ధికి ఎల్లప్పుడూ నేను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ముఖ్యంగా నేటి యువత పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి, మత్తు పదార్థాలు మరియు మద్యపానానికి బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం ఒక దిక్సూచిలా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ ఆశయాల మేరకు 2047 నాటికి భారతదేశాన్ని అగ్రగామిగా నిలపాలంటే.. రాజకీయాలకు అతీతంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగాలని, యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ శాస్త్రి స్మారక యువజన సంఘం ముఖ్య పోషకలు రామ్ రెడ్డి, అధ్యక్షుడు బ్రహ్మం, బిఆర్ఎస్ పార్టీ, చైర్మన్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జెఏసి అధ్యక్షుడు మారం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బచ్చు నాగేష్, పార్టీ నాయకులు, లాల్ బహదూర్ శాస్త్రి స్మారక యువజన సంఘం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇల్లంతకుంట ఖండ లో శాఖల మహా సంగమం

**-ఆర్ఎస్ ఎస్ పవర్ హౌస్ లాంటిది**
**-శాఖలలో వ్యక్తి నిర్మాణ కార్యము సాధ్యమవుతుంది**
**-ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న స్వయం సేవకులు**
**-ఆర్ఎస్ఎస్ కరీనగర్ జిల్లా ప్రచార ప్రముక్ గీకురు శ్రీనివాస్**




మన ప్రజాప్రతినిధి/మనకొండూరు తేదీ 01 మార్చ్ :ఇల్లందకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రం ఆవరణ గ్రౌండ్ లో ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఇల్లంతకుంట ఖండ కార్య వాహ్ తాటిపల్లి మహేష్ ఆధ్వర్యంలో శాఖల మహా సంగమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీనగర్ జిల్లా ప్రచార ప్రముక్ గికుర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీకురు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిరోజు జరిగే నిత్యశాఖలో శారీరక్ వ్యాయామలు చేయడం ద్వారా శారీరక దృఢత్వం పెరుగుతుందని తెలియజేశారు. బౌద్ధిక్ అంశాల వలన భారతదేశము యొక్క విశిష్టత తెలుస్తుందని అన్నారు. సమత చేయడం వల్ల వ్యక్తులలో సమన్వయం నిర్మాణం అవుతుందని చెప్పారు. ఆటలు ఆడటం వల్ల సామాజిక సమరసత ఏర్పడుతుందని అన్నారు. కుటుంబ విలువలు ,పౌర విధులు, పర్యావరణ పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు. శాఖలో తయారైన వ్యక్తులు వివిధ రంగాలలో వారి ప్రతిభను చాటుతారని అన్నారు. శాఖ అనేది పవర్ హౌస్ లాంటిది అన్నారు. శాఖ లో క్రమశిక్షణ దేశభక్తి అలవాటు అవుతుందన్నారు. రాబోయే రోజుల్లో వివిధ గ్రామాలలో కూడా శాఖలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా సహ శారీరక్ ప్రముక్ ఎలిగేటి వంశీ క్రిష్ణ, జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు, ఖండ వ్యవస్థ ప్రముక్ కాసుపాక కిషన్, సేవా ప్రముక్ బొల్లం ధనుంజయ్, శారీరక్ ప్రముక్ కంకటి శ్రీకాంత్, ప్రచార ప్రముక్ సిద్ధం మహేందర్, సంపర్క ప్రముక్ చల్ల సాగర్, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు ఎగుర్ల శ్రీనివాస్,బిజెపి మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్, ఏబీవీపీ నాయకులు అక్కెం నాగరాజు, వివిధ గ్రామాల స్వయంసేవకులు పాల్గొన్నారు.



# పదవి విరమణ



మనప్రజాప్రతినిధి//తిరుమలగిరి: ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ అనివార్యమని, ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని వీజూా శాంతయ్య అన్నారు మన ప్రజా ప్రతినిధి తేదీ 1/3/2026 ఆదివారం తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాశెట్టి శ్రీనివాసు ఇందిర గార్లపదవీ విరమణ సభలో కాంప్లెక్స్ HM దామెర శ్రీనివాస్ మాట్లాడుతూ మాశెట్టి శ్రీనివాసులు ఆత్మాభిమానంతో విధినిర్వహణ చేసి పదవీవిరమణ చేయడం అదృష్టవంతులని కొనియాడారు. ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన పదవీవిరమణ సమావేశంలో సర్పంచ్ బోయపల్లి కిషన్, AAPC చైర్ పర్సన్ కవిత, GHM \T అశోక్, మేడబోయిన శ్రీనివాస్, అశోక్ రెడ్డి, సోమయ్య, బోసుబాబు, నాగారం వీజూా ప్రభాకర్, మోడల్ స్కూల్ Prinicipal సంజీవ కుమార్, వివిధ సంఘాల నాయకులు, రహమాన్ అలీ, పాలేపు చంద్రశేఖర్, టీచర్స్ డాక్టర్ మేడబోయిన లింగయ్య, ఖసంతోష్ కుమార్, చీ బాలకిషన్, K dÓÔá, P వెంకటేశ్వర్లు, నాగరాజు, రాజీవ్, స్వప్న, దుర్గమ్మ, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# నేరేడుచర్ల పట్టణ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి కి సన్మానం



నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )– సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన దొండపాటి అప్పిరెడ్డి తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించిన బి ఆర్ఎస్ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం వారు అహర్నిశలు కృషి చేసి, అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి మున్సిపాలిటీలో ఒంటరి పోరాటం చేసి, 6 వార్డుల లో తమ కౌన్సిలర్స్ గెలిచిన శుభసందర్భంగా వారికి హృదయ పూర్వక హార్థిక శుభాకాంక్షలు,అభినందనలుతెలియజేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో.. పాల్గొన్న ఉమ్మడి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగశేఖర్, మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య, మాతంగి శ్రీనివాసరావు, కొత్తపల్లి రాములు, పగిడి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి






మనప్రజాప్రతినిధి//చేగుంట మార్చ్ 01:చేగుంట మండల పరిదిలోని కన్యారం గ్రామం లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ సర్పంచ్ కర్రే పుష్ప శంకరయ్యా హాజరయ్యారు. అనంతరం వారు ఇందిరమ్మ ఇల్లుకు రిబ్బన్ కట్ చేసి ఇళ్ల గృహ ప్రవేశంను ప్రారంభించారు. అనంతరం వీరిని లబ్ధిదారులు శాలువాతో సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు అన్నం ఆంజనేయులు, స్టాలిన్ నర్సిములు, పక్కిర్ నాయక్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్,వడియారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్,చిన్న శివనూర్ ఉపసర్పంచ్ ప్రశాంత్, ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు మోహన్ నాయక్, మద్దూరి రాజు, అయిత పరంజ్యోతి, కన్యారం సతీష్, సాబ్ ర్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 01:చేగుంట మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అద్యక్షుడు కొలుపుల రామస్వామి మాదిగ అద్వర్యంలొ గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొలుపుల రామస్వామి ఆధ్వర్యంలో అమరవీరుల చిత్ర పటలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం తాను మాట్లాడుతూ ...తరత రాలుగా అణిచివేయబడిన కులాలు చైతన్యమై వారి హక్కుల కొరకు ఉద్యమాలు,మొదలై, వారి అస్తిత్వ పునాదులను,నిర్మించుకునే ఈ ప్రక్రియలోజరుగుతున్న పోరాటమే, ఈ సంస్కరణ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం లక్ష్య సాధనలో భాగంగా 2009 ఫిబ్రవరి 28న గాంధీభవన్ ఘటనలోవీరమరణం పొందిన అమరులు పొన్నాల సురేందర్ మాదిగ,మహేష్ మాదిగ,దేవేందర్ మాదిగ, ప్రభాకర్ మాదిగ,గత పోరాటంలో వీర మరణంసాధనలో వారి త్యాగం మరువలేనిది. స్వాతంత్ర,తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమరుల తీరుగానే,మాదిగజాతి కొరకు దేశ ,రాష్ట్ర వ్యాప్తంగా ప్రాణ త్యాగం చేసిన అమరవీరులఆశయాలు స్మరించుకుంటూమార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవంజరుపపుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం ఎమ్మర్పిఎస్ అధ్యక్షులు కొలుపుల రామస్వామి మాదిగ, ఉపద్యక్షులు నిల రాములు. బక్క సాయిబాబా. కొన్మండ శంకర్. పొట్టి గణేష్ మాదిగ. పుర్ర అగం మాదిగ. తెలంగాణ ఎమ్మర్పిఎస్. జతియకార్యదర్శ ఎర్ర యాదగిరి మాదిగ. శ్రవన్ కుమార్ మాదిగ. సుంచు బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన మార్కెట్ కమిటీ చైర్మన్



మన పజాప్రతినిధి కొండపాక(కుకునూరు పల్లి):ఎల్లాయగూడ గ్రామంలో (ఎన్ ఆర్ జి ఎస్ )నిధుల తొ 30 లక్షల విలువ గల తో కల్వర్టు నిర్మాణానికి శనివారం రోజు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన ఉమ్మడి కొండపాక మండల మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డమైన రవీందర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

సోమవారం ఫిబ్రవరి 2 2026



# ప్రజా మాన్ననలు పొందాలి

**-పాలకులు చిత్తశుద్ధితో పని చేయాలి**
**-ప్రముఖ సంఘసేవకులు కట్టే నాగేష్ పటేల్**
**-గ్రామ పాలకవర్గానికి సన్మానం**



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 01,:చేగుంట మండలం చందాయిపేట్ గ్రామం లో నూతనంగా ఎన్నికై న గ్రామ సభ్యులు చిత్తశుద్ధితో పనిచేసి, ప్రజల మన్ననలు పొందాలని గజ్వేల్ ప్రముఖ సంఘ సేవకులు కట్టే నగేష్ పటేల్, అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాయలంలో సర్పంచ్ తాలూకా మహేశ్వరీ, సాయిబాబా, ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, పెద్ద శివనూర్ సర్పంచ్ నర్సిములు, ఉప సర్పంచ్ అన్నం మల్లేష్ ను వార్డ్ మెంబెర్స్ లను ఘనంగా సన్మానించారు. అనంతరం తాను మాట్లాడుతూ.సర్పంచ్ లు తమ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ .గ్రామాన్ని అభివృద్ధి చేయాలాన్నారు,ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మొహమ్మద్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, గ్రామ వార్డ్ మెంబెర్స్, నాయకులు బాసా రాజు, ఆక్బార్,శోభన్, ఆనందాస్ ఆంజనేయులు, మైసరి దుర్గయా, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు మట్ల బాధితులలో అర్హులకు అండగా ఉంటాం



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్చి 15 నాటికి వెలుగుమట్ల బాధితులలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు వెలుగుమట్ల భూదాన్ బాధితులతో చర్చించి మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూములలో ఉన్న ఆక్రమణల తొలగింపులో నిరాశ్రయానికి గురైన అర్హులైన పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా కల్పించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం కలెక్టరేట్ లో వెలుగుమట్ల బాధితులతో చర్చించి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ప్రభుత్వ స్థలంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, బాధితులు ఎవరికైనా డబ్బులు ఇస్తే తమకు సమాచారం అందించాలని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ బాధితులలో అర్హులైన పేదలకు వారి సొంత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి భరోసా కల్పించారు. వెలుగుమట్ల అంశాన్ని కొందరు రాజకీయాలకు వాడుతున్నారని, తాము ఈ అంశాన్ని కేవలం పేదల కోణంలోనే చూస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎట్టి పరిస్థితుల్లో ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్యాయం జరిగే ప్రసక్తే ఉండదన్నారు. వెలుగుమట్ల ప్రభుత్వ భూదాన్ భూముల ఆక్రమణలో తప్పు ఒకరు చేస్తే, శిక్ష మరొకరికి వచ్చినట్లు కొంతమంది బాధితులు తెలియక అక్కడ ఇండ్ల పట్టాలు పొందామనే భ్రమలో ఇండ్లు కట్టుకున్నారని మంత్రి అన్నారు.వెలుగుమట్ల సంఘటనలో బాధితులు ఎప్పటినుంచి ఇక్కడ ఉంటున్నారు, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయో అధికారులతో క్షుణ్ణంగా విచారణ చేయించి నిరుపేదలకు తప్పనిసరిగా న్యాయం చేస్తామని అన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములలో కొంత మంది ప్రభుత్వ ఉద్యోగులు, ఇందిరమ్మ ఇళ్లు తీసుకున్నవాళ్లు కూడా ఉన్నట్లు తెలుస్తోందని, అటువంటి వారికి కాకుండా మిగిలిన అర్హులైన పేదలందరికీ ఖమ్మం పరిసర ప్రాంతాల్లో, సంబంధిత బాధితుల సొంత ప్రాంతాల్లో ఇంటి స్థలం ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. బాధితులు వెలుగుమట్ల ఇంటి స్థలం

కోనం

ఎవరికి డబ్బులు ఇచ్చారో నిర్భయంగా పోలీసు అధికారులకు చెప్పాలని, ఆ డబ్బులు కూడా బాధితులకు వచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చే ఇండ్ల దగ్గర అంగన్వాడీ కేంద్రం, పాఠశాల, త్రాగు నీరు, విద్యుత్ సౌకర్యం, మౌళిక వసతులు కల్పిస్తామని అన్నారు. పేద ప్రజల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, గత పాలకులు వెలుగుమట్ల బాధితులకు పట్టాలు పంపిణీ చేయని కారణంగానే నేడు కూల్చివేతలు జరిగాయని మంత్రి అన్నారు. ప్రతి అంశాన్ని రెచ్చగొట్టే ధోరణితో చూడవద్దని తెలిపారు. మార్చి 15 నాటికి అర్హులైన పేదలకు తప్పనిసరిగా ఇళ్లస్థలాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి వెలుగుమట్ల సంఘటన బాధితులకు న్యాయం చేయడానికి తీసుకుంటున్న చర్యలను మంత్రి వివరించారు. మంత్రి వివరణ అనంతరం వెలుగుమట్ల బాధితులు దళారులకు ఎలా డబ్బులు ఇచ్చి మోసపోయామో మీడియా ప్రతినిధుల ఎదుట వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత అధికారులు, వెలుగుమట్ల బాధితులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం




మనప్రజాప్రతినిధి// అక్బర్ పేట్ భూంపల్లి మండల్: అక్బర్పేట్ భూంపల్లి మండలం సిద్దిపేట జిల్లా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో జరిగిన ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన మాదిగ అమరవీరులకు నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ యువకులు, పాల్గొన్నారు సామాజిక ఉద్యమాలతో మీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాకి కొండలు, మాదిగ యం ఎస్ పి మండల అధ్యక్షులు జీడిపల్లి రాజశేఖర్ మాదిగ అక్బర్పేట్ – భూపల్లి మండల్ సిద్దిపేట జిల్లా ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగల గల్ల పరశురాములు. మరియు కార్యదర్శి మండల్ ముచ్చినపల్లి దుబ్బరాజం. మరియు కాకి యాదగిరి. పల్లె దేవానందం. పొట్ల సాగర్ కాల్వల్ల బాలరాజు. కాకి రాజు.కాల్వల్ల అశోక్.కాకి తరుణ్. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# గీతాంజలి హైస్కూల్ విజ్ఞాన ప్రదర్శన ఘన విజయం

**-జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా 120కి పైగా మోడళ్లతో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన**






మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్:జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ కీసర సర్కిల్ పరిధి జవహర్ నగర్‌లోని గీతాంజలి హైస్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ ఘనవిజయం సాధించింది. పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి ఆధ్వర్యంలో, లీడ్ తెలంగాణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఏ. వరలక్ష్మి నేతృత్వంలో ఈ ప్రదర్శనను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు చంద్రకళ, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై జ్యోతి వెలిగించి, రిబ్బన్ కట్ చేసి ప్రదర్శనను ప్రారంభించారు. నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు. మొత్తం సుమారు 115120 మోడళ్లు ప్రదర్శించబడగా, వాటికి సందర్శకుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రతి స్టాల్ వద్ద విద్యార్థులు ధైర్యంగా తమ ప్రాజెక్టులను వివరిస్తూ ఆకట్టుకున్నారు. చిన్నారుల నుంచి ఉన్నత తరగతి విద్యార్థుల వరకు అందరిలోనూ ఉత్సాహం, ఆత్మవిశ్వాసం స్పష్టంగా కనిపించింది. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, విద్యార్థులు ప్రాజెక్టులను వివరించే తీరు అభినందనీయమన్నారు. భవిష్యత్తులో శాస్త్రరంగంలో మరిన్ని ఆవిష్కరణలు చేసి దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతూ, సమకాలీన సమస్యలకు పరిష్కారాలను సూచించే విధంగా విద్యార్థుల ఆలోచనలు రూపుదిద్దుకోవడం సంతోషకరమన్నారు. ప్రతి మోడల్ విద్యార్థుల కృషి, అంకితభావం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వానికి ప్రతీకగా నిలిచిందన్నారు. లీడ్ తెలంగాణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఏ. వరలక్ష్మి మాట్లాడుతూ, ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ప్రదర్శనలో పర్యావరణ పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, సౌరశక్తి వినియోగం, కాలుష్య నియంత్రణ, స్మార్ట్ సిటీ రూపకల్పన, మానవ శరీర నిర్మాణం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వంటి విభిన్న అంశాలపై మోడళ్లు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడం, సృజనాత్మకతను పెంపొందించడం, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేయడం ఈ ప్రదర్శన ప్రధాన ఉద్దేశమన్నారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కర్నే సురేందర్ విద్యార్థుల కృషిని అభినందించారు. ఉపాధ్యాయులు మురళి, ప్రవీణ్, అజిత్, శారదా, కుమారి, బి. జ్యోతి, వి. జ్యోతి, భాగ్యలక్ష్మి, లక్ష్మి టీచర్, పర్యవేక్షకురాలు నాగలక్ష్మి తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించడం విశేషంగా నిలిచింది. వారి ప్రోత్సాహం పిల్లల ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచిందని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థుల శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా,పాఠశాలకు గర్వకారణంగా నిలిచిన ఈ విజ్ఞాన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.